



# మన భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

శుక్రవారం 5 జూన్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2





## నేటి నుంచి తెలంగాణలో పెరుగనున్న భూముల ధరలు!

భానుపురి /హైదరాబాద్

తెలంగాణలో సవరించిన భూముల మార్కెట్ విలువలు రేపటి నుంచి అమల్లో కి వస్తాయని తెలంగా ణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలిపారు. భూముల విలువల సవరణ శాస్త్రీయంగా హేతు బద్ధంగా చేపట్ట మన్నారు. క్షేత్రస్థాయి అధ్యయ నం మార్కెట్ పరిస్థి తుల మేరకు కొత్త విలువలు ఉన్నాయ న్నారు. నిపుణుల సూచనలు అధికారుల సలహాలతో ఈ నిర్ణ యం తీసుకున్నట్లు చెప్పారు ప్రాంతాల వారీగా మార్కెట్ ధరలు రిజిస్ట్రేషన్లు పరిశీలించామన్నారు. వాస్తవ మార్కెట్ విలువలకు, ప్రభుత్వ విలువలకు మధ్య భారీ వ్యత్యాసాలు ఉండడం వల్ల భూ లావాదేవీల్లో అనేక సమస్యలు ఉత్పన్నమ య్యాయని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ పరిస్థితులను సరి దిద్దేందుకు రాష్ట్రం లోని 144 సబ్ రిజి స్ట్రార్ కార్యాలయాల పరిధిలో మార్కెట్ విలువల పునఃసమీక్ష చేశామని వివరించారు. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధికి ఉన్న అవకాశాలు, వృద్ధి రేటు, ఇటీవల జరిగిన భూముల లావాదేవీ లు, వేలంపాటలు, డిమాండ్, కొత్త రహదారులు, కారిడార్లు, ఓఆర్ఆర్, రీజినల్ రింగ్ రోడ్డు, పారిశ్రామిక ప్రగతి, మౌలిక




వసతుల విస్తరణ వంటి అంశా లను పరిగణనలోకి తీసుకొని విలువలను నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటికే అధిక మార్కెట్ విలువలు ఉన్న ప్రాంతాల్లో ఎలాం టి పెంపు ప్రతిపాదించ లేదని చెప్పారు. కోర్ అర్బన్ రీజియన్ క్యూర్, హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో వ్యవసాయ భూము లు, ఫ్లాట్లు, ప్లాట్లకు కనీస ప్రాథమిక ధరల నూ నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.

## సమాజ రుగ్మతలకు చికిత్స చూపే వైద్యుడు ఉపాధ్యాయుడు

భానుపురి/సూర్యాపేట టౌన్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర సూర్యాపేట నందు డిటిఎఫ్ పూర్వ జిల్లా కార్యదర్శి చర్లపల్లి వెంకటయ్య, స్కూల్ అసిస్టెంట్,జీవశాస్త్రం, ఎంపీ యూపీఎస్ కాసర బాదు ఉద్యోగ విరమణ అభినందన సభ డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు షేక్ ఉమర్ అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య హాజరయ్యారు .ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఆదర్శప్రాయమైనది. దేశం ఏదైతేనేం మట్టి అంతా ఒక్కటే తల్లులు వేరైతేనేం చనుబాల తియ్యదనం ఒక్కటేలే అని ప్రపంచ దేశాలు, ఆయా దేశాల్లోని పౌరులు అంతా సమానమే అని విశ్వ మానవ సౌభ్రాతృత్వాన్ని చాటిన చరబండరాజు అలియాస్ బద్దం భాస్కర్ రెడ్డి ఒక ఉపాధ్యాయుడు,అతని లాంటి ఎందరో ఉపాధ్యాయుల ఆశయాలను కొనసాగిస్తున్న డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ లో చర్లపల్లి వెంకటయ్య గారు పనిచేస్తూ ఉండడం వారికే కాకుండా సంఘానికి కూడా ఎంతో గర్వకారణం అన్నారు .డిటిఎఫ్ ఉపాధ్యాయులు వృత్తినిబద్ధత సామాజిక బాధ్యతతో పనిచేస్తూ సమాజంలోని రుగ్మతలకు చికిత్స చేసే వైద్యునిలా పనిచేస్తారు.పేదల జీవితాలు మారడం కొరకు తమకు నచ్చిన సాహిత్య ప్రక్రియలైన కవితలు, కథలు, వ్యాసాలు, పాటలు రాస్తారు.ప్రసంగిస్తారు.పా డుతారు. ఆడుతారు ప్రజలను చైతన్య పరుస్తారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హక్కుల కొరకు కలె బడతారు, నిలబడతారు. ఈ




అన్ని లక్షణాలు కలబోసుకున్న వ్యక్తి వెంకటయ్య గారు వారిని అందరు ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రైవేటుపరం కార్పొరేట్ పరం చేయచూస్తుంది. దీనిని డిటిఎఫ్ ఉపాధ్యాయులు తమ పని విధానాన్ని మెరుగుపరచుకోవడం ద్వారా పేద ప్రజల ఆదరాభిమానాన్ని చూరగొని ప్రభుత్వం బదులకు తమ పిల్లల్ని పంపేలా చూడాలి అని ఉపాధ్యాయులను కోరారు. చర్లపల్లి వెంకటయ్య గారు మొదటి నుండి తన ఉద్యోగ విరమణ వరకు డిటిఎఫ్ సభ్యుడిగానే కొనసాగడం ,డి టిఎఫ్ ఆశయాల కనుగుణంగా నడుచుకోవడం, ఉపాధ్యాయ ఉద్యమాలలో, సామాజిక ఉద్యమాలలో ఎప్పుడు పిలిస్తే అప్పుడు భాగస్వాములై విజయవంతం చేశాడు అని అన్నారు.పెన్ పహాడ్, సూర్యాపేట మండల విద్యాధికారులు నకిరేకంటి రవి, శేషగాని శ్రీనివాస్ గౌడ్, మద్దిరాల మాజీ విద్యాధికారి తండు వెంకటనారాయణ, సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్ భద్రయ్య,సీనియర్ నాయకులు కె వేణు, బి వి రావు, కె యోగానంద్ , సిద్దిక్ పాషా,సహా ఉపాధ్యాయులు విప్లవ్, మహేష్, సైదా వెంకటయ్య గారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు మన్నూరు నాగన్న ,బి.క్రాంతి కుమార్, నకిరేకంటి వెంకన్న,డి సుజాత,జిల్లా ఉపాధ్యక్షులు బి దేవేందర్, ఏ గణిత,ఏ రామ్ సింగ్ ,జిల్లా కార్యదర్శులు పి కోటయ్య ,ఎండి సాహెబ్ అలీ,ఆర్ నాగయ్య ,ఫజల్ ఆబ్ ఖాన్ సీనియర్ సభ్యులు ఇరుగు యాదగిరి, వై చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ సుధాకర్, బి రవీందర్,జి వెంకటేశ్వర్లు, జె రమణ, జి రమాదేవి,పి నర్సయ్య, జె అబ్రహం, రమేష్ , ప్రేమ్ కుమార్, ఎస్ విజయ్, మెంతబోయిన సైదులు, కొరివి మధు, అలీముద్దీన్, నరసింహాచారి, రెబ్బ రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ధన, ప్రాణ రక్షణలో పోలీసుశాఖ నిరంతరం పని చేస్తుంది






భానుపురి /సూర్యాపేట టౌన్

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఈరోజు సూర్యాపేట మున్సిపాలిటీ పరిధి 1వ వార్డు కుడకుడ గ్రామం నందు నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నర్సింహా హాజరై మాట్లాడారు. ప్రజలు, సమాజం అభివృద్ధికి ప్రభుత్వాలు విశేష కృషి చేస్తున్నాయి, అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధికి పాటుపడుతుంది అన్నారు, గ్రామం సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకు త్వరితగతిన వాటికి పరిష్కారం చూపడం కోసం ఈ గ్రామ, వార్డు సభలు ముఖ్య ఉద్దేశ్యం, అధికారులు ప్రజల వద్దకు వచ్చి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారు అని తెలిపినారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందని శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళుతున్నామని ఆధునిక పోలీసులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పౌరులు సత్ప్రవర్తనతో చట్ట పరిధిలో నడుచుకోవాలని సూచించారు. స్థానిక సమస్యలపై, అసాంఘిక కార్యకలాపాలపై, ఆకతాయిల పై సమాచారం ఇవ్వడం లో ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని ఒక పోలీస్ అన్నారు. తగాదాలు గొడవలు పెట్టుకుంటే కేసుల పాలవుతారని ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు.. సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు. మహిళల భద్రత లో పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత పనిచేస్తుందని అన్నారు, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల గురవ్వకుండా సురక్షితంగా గమ్యం చేరాలని అన్నారు. మన సమాజంలో యువతను గంజాయి లాంటి మాదకద్రవ్యం పట్టిపీడిస్తుందని దీనిని క్షేత్రస్థాయిలో నిర్మూలించాల్సిన బాధ్యత అందరికీ ఉన్నదని, గంజాయి కి సంబంధించిన సమాచారాన్ని పోలీసువారికి ఇవ్వాలని సూచించారు. ఫోన్లకు సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు బ్లూ లింకులు అనుసరించి బహుమతులు ఉన్నాయంటే అత్యాశ పోయి వ్యక్తిగత వివరాలు అపరిచితులకు ఇచ్చి ఆర్థికంగా నష్టపోవద్దని సైబర్ మోసాలకు గురికావద్దు అని తెలిపారు. దాడులు, దొంగతనాలు, మహిళా వేదింపులు, రోడ్డు ప్రమాదాలు లాంటి సమస్యలపై, పోలీసు స్టేషన్ కు రాలేని పరిస్థితుల్లో ప్రజలు డయల్ 100, 112 కు సమాచారం ఇచ్చిన వెంటనే ఫిర్యాదుదారుల వద్దకే వచ్చి ఇంటి నుండే కేసులు నమోదు చేసి కేసు పత్రాలను ఫిర్యాదుదారులకు బాధితులకు అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్, మునిస్పల్ కమిషనర్, స్థానిక కౌన్సిలర్, హెల్త్ సెంటర్ వైద్యులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ అధికారులు, స్థానిక ఎస్ఐ, గ్రామ పౌరులు ఉన్నారు.




## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

భానుపురి/సూర్యాపేట టౌన్



సూర్యాపేట పట్టణంలోని 31వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని వాసన్ లేజర్ ఆస్పత్రి వైద్యం బృందం అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం బ్రాహ్మణ కళ్యాణ మండపంలో వారు ఉచిత క్యాంపు ను నిర్వహించారు. ఈ సందర్భంగా వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి వైద్య బృందం మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించింది.ఆసుపత్రి ప్రతినిధులు మాట్లాడుతూ, శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు కార్డులు అందజేస్తున్నామని, వాటిని భద్రపరుచుకుంటే రెండు నుంచి నాలుగు సంవత్సరాల వరకు ఎప్పుడైనా ఆసుపత్రికి వచ్చి ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు. అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని, శుక్లం (క్యాటరాక్ట్) వంటి కంటి వ్యాధులకు సాధారణంగా రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చయ్యే లెన్స్ ఆపరేషన్లను కేవలం రూ.5 వేలకే అందిస్తున్నామని వెల్లడించారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్య బృందం కోరింది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనార్ధన చారి,నిస్సి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయుడమే టి. యుం. యు లక్ష్యం




భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట ఆర్టీసీ డిపో టి యం యు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గురువారం స్థానిక సూర్యాపేట పబ్లిక్ స్కూల్ యందు టి. యం. యు ఆర్టీసీ కార్మికుల సమావేశం సమావేశం పిండిగా వెంకన్న ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మజ్దూర్ యూనియన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ బి. పుల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి జి అంజయ్య, జిల్లా కార్యదర్శి ఎస్. సుధాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వములో విలీనం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ పనిచేస్తుందని చెప్పారు. అనంతరం సూర్యాపేట డిపో కమిటీని ఎన్నుకున్నారు. డిపో చైర్మ న్ గా దంతాల కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గరిణే ఏకాంబరము , అధ్యక్షులుగా చింతల రాంబాబు, డిపో కార్యదర్శిగా మాచర్ల లచ్చయ్య, సహాయ కార్యదర్శులుగా డి నాగా చారి, కోశాధికారిగా కక్కిరేణి రాంబాబు, గ్యారేజీ సెక్రటరీగా మల్లయ్య, మహిళ సంయుక్త కార్యదర్శిగా జి సైదమ్మ, ముఖ్య సలహాదారులు యం. వెంకన్న, కె. సుధాకర్, కె. ఆర్ చారిలతో పాటు పూర్తి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ ఏ సమస్యలు వచ్చినా ముందుండి పరిష్కరిస్తామని తెలిపారు.

## సమస్యలపై ఒకటో వార్డు కౌన్సిలర్ ని నిలదీసిన మహిళలు

భానుపురి /సూర్యాపేట టౌన్



ఒకటో వార్డు కౌన్సిలర్ బానోతు సైదులు ని వార్డులో నెలకొన్న నీటి ఎద్దడి, వీధిలైట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 99 రోజుల పట్టణ ప్రగతి ప్రజా ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కౌన్సిలర్ ని వార్డ్ మహిళలు నిలదీశారు. కనీసం వార్డు సమస్యలు చెప్పుకోవడానికి కౌన్సిలర్ కు ఫోన్ చేస్తే ఎత్తడం లేదని వార్డు మహిళలు ఘెరావ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కౌన్సిలర్ ని ఎన్నుకుంటే మా గోడు ఎవరు పట్టించుకోవాలని వాపోయారు.కాగా కౌన్సిలర్ మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే వాటర్ ట్యాంకులు తెప్పించి నీటి ఎద్దడి సమస్యని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలి

భానుపురి/ సూర్యాపేట టౌన్

రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని రాష్ట్ర ఐద్వా కార్యదర్శి మల్లు లక్ష్మి తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్ లో ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు జీవితం భారంగా మారిందని కేంద్ర ప్రభుత్వం అనాలోచిత విధానాలవల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆమె విమర్శించారు.పెట్రోల్,డీజిల్, వంట గ్యాస్ ధరలు పదే పదే పెంచడం వల్ల రవాణా చార్జీలు ,కూరగాయల ధరలు, పప్పు ధాన్యాలు, నూనెలు ఇలా అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని, బియ్యం మాత్రమే కాకుండా పప్పులు వంటనూనె చక్కెర ఉప్పు కందిపప్పు సబ్బులు తదితర 14 రకాల నిత్యావసర సరుకులు అందించాలని డిమాండ్ చేశారు మహిళలు, కార్మికులు, వృద్ధులు, నిరుద్యోగులు పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని అనారోగ్యం పాలవుతున్నారు అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళన నిరసన కార్యక్రమాలు నిర్వహి స్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి ఐద్వా జిల్లా ఆఫీస్ బేరర్స్ మేకన బోయిన సైదమ్మ, జూలకంటి విజయలక్ష్మి షేక్ ఖాజాబీ జిల్లా కమిటీ సభ్యురాలు యానాల సుశీల, పిండిగ నాగమణి, మమత మహిళా నాయకురాలు చిత్రం భద్రమ్మ, జంపాల స్వరాజ్యం, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ ఏది?

భానుపురి/సూర్యాపేట టౌన్

బిజెపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని రోజు రోజుకు మహిళలపై దాడులు జరుగుతున్నాయని భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలో ధర్మబిక్షం భవనంలో నిర్వహించిన 72వ భారత జాతీయ మహిళ సమైక్య అవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరణ అనంతుల మల్లేశ్వరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవరశీ మల్లేశ్వరి మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ అమలు పరచడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని వాపోయారు. షీ టీం బృందాలు సంఖ్యను పెంచాలని పాఠశాల, కళాశాల బస్టాండ్, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో ప్రధాన కూడళ్లల్లో మహిళలను, బాలికలను వేధిస్తున్న ఆకతాయిలను గుర్తించి కఠినంగా శిక్షించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వశీ ప్రతి మహిళకి 2500 ఇస్తామని చెప్పి మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఉప్పునూతల కోటమ్మ, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ లక్ష్మి, దంతాల పద్మ రేఖ, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు దేశ గాని హేమలత, పొదిల వెంకటమ్మ, కోనేటి జయమ్మ, పి అలివేలు, పి మౌనిక, పసుపులేటి జ్యోతి,



హైదరాబాద్ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు

## టీపీసీసీ ఎస్సీ విభాగ రాష్ట్ర కార్యదర్శిగా బాణాల వెంకన్న నియామకం

భానుపురి /హైదరాబాద్



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ విభాగ రాష్ట్ర కార్యదర్శిగా సూర్యాపేట మండలం ఇమాంపేటకు చెందిన బాణాల వెంకన్నను నియమిస్తూ టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేశారని ఆయన విలేకరులకు తెలిపారు.ఈ మేరకు జూన్ 1 తేదీన విడుదల చేసిన ఉత్తర్వుల నియామక పత్రాన్ని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కల్వంపల్లి సత్యనారాయణ ,టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా వెంకన్న అందుకున్నారు .పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, సేవలను గుర్తించి రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలను అప్పగించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాష్ట్రంలో టీపీసీసీ ఎస్సీ విభాగాన్ని మరింత బలోపేతం చేసి, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వెంకన్న కీలక పాత్ర పోషిస్తారని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తూ ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

## సామ్ సంగ్ షోరూం నందు సరికొత్త గృహోపకరణాలు



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణంలోని కుడ కుడ రోడ్‌లో సాంసంగ్ నూతన ఎక్స్‌క్లూజివ్ షోరూమ్ గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమైన వేళ షోరూం నందు సరికొత్త అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన గృహోపకరణాలు వినియోగదారుల ముందుకు తీసుకువచ్చామని బ్రాంచ్ మేనేజర్లు ఆనంద్ సల్ల, శ్రీనివాస్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి కొనుగోలుపై కచ్చితమైన బహుమతితో పాటు లక్కీ స్క్రాచ్ కార్డు పొందే అవకాశాన్ని కల్పించడం జరిగుతుందని, దీంతో పాటు బ్యాంకులు అందించే క్రెడిట్ కార్డుల ద్వారా జరిపే కొనుగోళ్లపై ఆకర్షణీయమైన క్యాష్‌బ్యాక్ ఆఫర్లు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వినియోగదారుల ఆర్థిక సౌలభ్యం కొరకు అన్ని రకాల ప్రముఖ ఫైనాన్స్ సౌకర్యాలతో పాటు, ప్రత్యేకంగా సాంసంగ్ ఫైనాన్స్ సదుపాయం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్ నుండి అయ్యప్ప మోహన్, రాజేష్ గణేషన్, సునీల్ రాజు, డిస్ట్రిబ్యూటర్లు వల్లభ సురపూర్, చుక్కా ప్రవీణ్, అలాగే ఏఎస్ఎమ్ నరేష్, అనిల్, ఏబీఎమ్ గంగాధర్ రెడ్డి, స్టోర్ మేనేజర్, టీఎల్ ఉత్తేజ్, కరుణాకర్, సత్యనారాయణ, ఇంచార్జ్‌లు ఉమేష్, నరేష్, రమేష్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల్లో జూన్ 12 నుంచి బ్రేక్‌ఫాస్ట్ పథకం



భానుపురి/సూర్యాపేట టౌన్

తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల పోషకాహారాన్ని మెరుగుపర్చే లక్ష్యంతో జూన్ 12 నుంచి బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. తొలి దశలో ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేయనున్నారు.ఈ పథకం కింద అంగన్‌వాడీ పిల్లలకు ప్రతిరోజూ ఉప్మా లేదా కిచిడితో పాటు పాలు అందించనున్నారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించి, ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తోడ్పడేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.అయితే రాష్ట్రంలో కొనసాగుతున్న తీవ్ర ఎండల నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రస్తుతం ఉన్న సెలవులను జూన్ 10 లేదా 12 వరకు పొడిగించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. సెలవులు పొడిగితే బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభం కూడా వాయిదా పడే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు.

## వేసవి సెలవులు పొడిగింపు

భానుపురి/హైదరాబాద్



తెలంగాణలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులను పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అంగన్‌వాడీలకు ఈ నెల 15వ తేదీ వరకు సెలవులు పొడిగిస్తూ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.

## పర్యావరణ పురస్కారానికి ఎంపికైన సూర్యాపేట మున్సిపాలిటీ

భానుపురి/హైదరాబాద్





వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో విశేష కృషి చేస్తున్న సూర్యాపేట మున్సిపాలిటీకి అరుదైన గౌరవం దక్కింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చే 'ఉత్తమ పర్యావరణ పనితీరు పురస్కారం'కు సూర్యాపేట ఎంపికైంది. ఈ పురస్కారాన్ని ఈ నెల 5న హైదరాబాద్‌లోని టి.జి.పి.సి.బి కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో అధికారులు అందజేయనున్నారు.

## మీల్ మహదేవ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన బెలిదే శ్రీనివాస్



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట పట్టణ అధ్యక్షునిగా గెలుపొందిన బెలిదే శ్రీనివాసులు ఈ రోజు సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ ను గురువారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మీలా మహదేవ్ శుభాకాంక్షలు తెలిపి అభినందించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం నాయకులు మొరిశెట్టి లక్షాధి కక్కిరేని చంద్రశేఖర్, మీలా రవిశంకర్, ఉప్పల సత్యనారాయణ, బేలీదే అంజయ్య, బిక్కుమల్ల కృష్ణ, మిట్టపల్లి రమేష్ ,రాచకొండ శ్రీనివాస్, గుండా వెంకన్న, సోమ వెంకటేశ్వర్లు,సోమ ప్రవీణ్ కుమార్, దోగుపర్తి ప్రవీణ్, శ్రీనాథ్, సోమ నరసింహారావు ఉమా మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై మోపిన భారాలను వెంటనే ఉపసంహరించుకోవాలి

భానుపురి/సూర్యాపేట టౌన్





ఎంసిపి ఐ (యు) కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న భారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ కు వినతి పత్రం అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా వెంకన్న నజీర్ మాట్లాడుతూ ప్రజలపై మోయలేని భారాలను మోపుతూ ప్రజలను మరింత పేదవాళ్లుగా తయారయ్యేందుకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కారణమవుతున్నదని ,ఒకవైపు నిరుద్యోగం ,ఆకలి చావులు ఆత్మహత్యలు పెరిగిపోతున్న తరుణంలో మరోవైపు మూలిగే నక్కపై తాటిపండు పడ్డచందంగా పెట్రోల్ , డీజిల్ భారం సామాన్య ప్రజల పాలిట శాపంగా మారాయన్నారు . ఈ తరుణంలో ప్రజలు మేలుకొని తిరగబడకపోతే ప్రజలు మరిన్ని కష్టాలను చవి చూడాల్సి వస్తుందని ప్రజా ఉద్యమాల వైపు చైతన్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు లింగంపల్లి రాజు నూక పంగు వైభవ్ చిక్కుళ్ళ విజయ్ కుంచం రామారావు నక్క శ్రీనివాస్ ఎలుగురి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ముగింపు సభలు

భానుపురి/యాదాద్రి భువనగిరి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ముగింపు కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ 2వవార్డు, 3వార్డు లలో వార్డు సభలు నిర్వహించారు ఈ వార్డు సభలలో ప్రజలకు సాలిడ్ వెస్ట్ మేనేజిమెంట్ రూల్స్ 2026,జల్ సంచయ్ -- జల్ భగీరత పథకం క్రింద ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టుట,మురికి కాలువల శుభ్రం చేయుట మరియు పూడిక తీయు పనులు,వర్షాకాల సంసిద్ధత పై కార్యాచరణ ప్రణాళిక, మంచి నీటి సరఫరా మరియు నిర్వహణ,నీరు నిలువ ప్రాంతాల నివారణ మరియు పారిశుద్ధ్యం, రోడ్ల నిర్వహణ మరియు వీధి దీపాలు, మొక్కలు మరియు పర్యావరణ సంరక్షణ కార్యక్రమాలు మరియు ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలను చర్చించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి , కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , 2వ వార్డు కౌన్సిలర్ వనరాశి మరియమ్మ , 3వ వార్డు కౌన్సిలర్ యాట శివ , మేనేజర్ జగన్ మోహన్ , మున్సిపల్ సిబ్బంది రాజు, బాబు & మెప్మా రిసోర్స్ పర్సన్ లు తదితరులు పాల్గొన్నారు.